సెల్ఫీ విత్ గణేశ్



మట్టి గణపతి విగ్రహంతో సూర్యాపేట జిల్లా కేంద్రం పరిధిలోని జేజే నగర్ కాలనీకి చెందిన చిన్నారి బండి సహర్ష్

క్లుప్తంగా

జెడ్పీ వైస్ చైర్మన్‌కు మాతృవియోగం



వీరభద్రమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి జగదీశ్ రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, బీఆర్‌ఎస్ ఆత్మకూర్ (ఎస్) మండల శాఖ అధ్యక్షుడు గోపగాని సుధాకర్‌గౌడ్‌ల మాతృమూర్తి గోపగాని వీరభద్రమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లో గురువారం మృతి చెందింది. వీరభద్రమ్మ మృతదేహానికి బొప్పారం గ్రామంలో మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్ కుమార్, సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణతో పాటు పలువురు బీఆర్‌ఎస్ నాయకులు నివాళులర్పించారు. స్వగ్రామం బొప్పారంలో అంత్యక్రియలు జరిగాయి.

బాగున్నావా పెద్దాయనా..!



సూర్యనారాయణగౌడ్‌తో మాట్లాడుతున్న మంత్రి జగదీష్ రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : బొప్పారం గ్రామంలో మంత్రి జగదీష్ రెడ్డికి తన తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డి స్నేహితుడు, మాజీ పోలీసు పటేల్ గోపగాని సూర్యనారాయణగౌడ్ తారసపడ్డారు. తండ్రి స్నేహితుడిని చూసిన వెంటనే మంత్రి ఆయన దగ్గరకు వెళ్లి బాగున్నావా పెద్దాయనా అంటూ ఆప్యాయంగా పలకరించారు. క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం హర్షణీయం



మాట్లాడుతున్న రామ్మూర్తి యాదవ్

సూర్యాపేట : చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించడం హర్షణీయమని శ్రీకృష్ణ యాదవ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ వైద్యుడు రామ్మూర్తి యాదవ్, మాజీ కౌన్సిలర్, విద్యావంతుల వేదిక ఉపాధ్యక్షురాలు ఊర గాయత్రి అన్నారు. గురువారం పట్టణంలోని ఆయన నివాసంలో వారు మాట్లాడారు. ఎన్నో సంవత్సరాలుగా మహిళలు ఎదురుచూస్తున్న కల నెరవేరిందని, మహిళా బిల్లును వెంటనే అమల్లోకి తెచ్చి ఓబీసీ మహిళలకు ఈ రిజర్వేషన్ వర్తించేలా చూడాలన్నారు.

మహాధర్నాకు తరలి రావాలి

భానుపురి : తెలంగాణ ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 26న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన చలో ఇందిరాపార్క్ మహాధర్నాకు కార్మికులు తరలి రావాలని జేఏసీ రీజియన్ కన్వీనర్ బత్తుల సుధాకర్ పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట డిపోలో మహాధర్నా వాల్‌పోస్టర్లను జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్మికులకు 10 ఏళ్లుగా వేతనాలు పెరగలేదని, 2017, 2021 వేతన ఒప్పందాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. కార్మికులకు పెన్షన్, మెరుగైన వైద్య సదుపాయం, పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రభుత్వం విధివిధానాలు రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపో జేఏసీ కన్వీనర్లు ఎస్‌సీ.సైదులు, ఉప్పు లక్ష్మయ్య, రమేష్, పరశురాములు, వెంకటేశ్వర్లు, సైదులు, చక్రపాణి, చైతన్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ పథకాలు బోగస్

అర్వపల్లి : కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు బోగస్ అని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి విమర్శించారు. గురువారం అర్వపల్లిలోని పీఏసీఎస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆచరణ సాధ్యం కాని హామీలు ప్రకటిస్తోందన్నారు. సమావేశంలో గంగధరి శ్రీనివాస్, ఎంపీటీసీ బిక్కునాయక్, కుక్కడపు సైదులు, కుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్, శేఖర్, ఉప్పలయ్య, వీరస్వామి, విఠల్, మహేష్ పాల్గొన్నారు.

సుందరంగా సద్దల చెరువు పరిసరాలు

సూర్యాపేటలోని సద్దల చెరువు (ట్యాంక్ బండ్) సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. ఇప్పటికే ట్యాంక్‌బండ్‌పై ఉన్న సౌకర్యాలతో పర్యాటకులను ఆకట్టుకుంటుండగా.. ఇటీవల ఏర్పాటు చేసిన గ్రీనరీ మరింత అందాన్ని తెచ్చిపెట్టింది. పర్యాటకుల కోసం ఏర్పాటు చేసిన కుర్చీలు వినూత్నంగా ఉన్నాయి. ఆకట్టుకునేలా ఎగురుతున్న పావురాలు, షేక్‌హ్యాండ్ రూపంలో కుర్చీలు, ఏనుగు వంటి కళాకృతులు ఏర్పాటు చేశారు. త్వరలోనే వీటిని ప్రారంభించనున్నారు.

– సాక్షి, స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సూర్యాపేట



సద్దల చెరువు (మినీ ట్యాంక్‌బండ్)పై ఏర్పాటు చేసిన గ్రీనరీ







మినీ ట్యాంక్ బండ్‌పై పర్యాటకులను ఆకట్టుకునేలా ఏర్పాటు చేసిన వివిధ కళాకృతులు



మినీ ట్యాంక్‌బండ్‌పై కనువిందు చేస్తున్న గ్రీనరీ



పక్షుల ఆకారంలో..

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయికులు

తిరుమలగిరి : ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 11వ వర్ధంతి వేడుకలను గురువారం చేనేత సహకార సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మంత్రి పదవికి సైతం రాజీనామా చేసి ఉద్యమించిన నేత లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం మండల సమన్వయకర్త వంగరి బ్రహ్మం, రామ్మూర్తి, కృష్ణమూర్తి, సోమకృష్ణ, రవి, కోటయ్య, శంకరయ్య, మల్లయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్లలో ఉపకోట కల్పించాలని ధర్నా



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

భానుపురి : 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లులో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మహిళలకు ఉపకోటా కేటాయించాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా రిజర్వేషన్ బిల్లు దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్ మాట్లాడారు. 33 శాతం మహిళా బిల్లుకు మద్దతు ఇచ్చిన పార్టీలన్నీ అగ్రవర్ణ పార్టీలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, బాలు, విజయరామరాజు, నరేష్, శ్రీనివాస్, సైదులు, శ్రీకాంత్, రమేష్, నాగరాజు, శేఖర్, ప్రవీణ్, వినీత్, రాంబాబు, అంబేద్కర్ పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

నూతనకల్ : భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంపూర్ణ ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో ఆరోగ్య పరీక్షలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్యశిబిరం

స్థానిక మాత జనరల్ ఆస్పత్రిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా గుండె వైద్య సేవలు అందించనున్నట్లు లయన్స్ క్లబ్ సభ్యులు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీఆర్ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో వైద్య నిపుణుడు మధన్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

అర్హులకు పథకాలు వర్తింపజేయాలి



అర్వపల్లి : రాస్తారోకో చేస్తున్న వారితో మాట్లాడుతున్న పోలీసులు



ఆత్మకూర్(ఎస్) : మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి

అర్వపల్లి : ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ వర్తింపజేయాలని గురువారం రామన్నగూడెంలో 365బీ హైవేపై సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడారు. దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి తదితర పథకాలను అర్హులకు ఇవ్వకుండా బీఆర్‌ఎస్ కార్యకర్తలకు మాత్రమే మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. పేదలందరికీ ప్రభుత్వ పథకాలను మంజూరు చేయాలని కోరారు. రాస్తారోకోతో వాహనాలు నిలిచిపోవడంతో ఎస్‌ఐ అంజిరెడ్డి తన సిబ్బందితో వెళ్లి రాస్తారోకో చేస్తున్న వారికి నచ్చజెప్పి విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, జమునగుంట్ల కృష్ణయ్య, ఆదెమ్మ, వినయ్‌యాదవ్, భద్రయ్య, వజ్జె వెంకన్న, వెంకటలు, జానయ్య, సుధాకర్, వెంకన్న, రాములు, నాగయ్య, ముత్తయ్య, కాశయ్య, భద్రమ్మ, చౌడమ్మ, జానయ్య, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం తన విధానాన్ని మార్చుకోవాలి

ఆత్మకూర్ (ఎస్) : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కేవలం బీఆర్‌ఎస్ కార్యకర్తలకే అనే విధానాన్ని తక్షణమే మార్చుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి మాట్లాడారు. అర్హులైన పేదలకు దళితబంధు, బీసీరుణాలు, గృహలక్ష్మి ఇళ్లు, డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మట్టిపల్లి సైదులు, జిల్లా కమిటీ సభ్యుడు దండా వెంకట్‌రెడ్డి, మండల కార్యదర్శి అవిరే అప్పయ్య, మండల కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సానబోయిన ఉపేందర్, నూకల గిరిప్రసాద్ రెడ్డి, గుండు లింగయ్య, యాతాకుల మల్లయ్య, తండా చంద్రయ్య, దండ శ్రీనివాస్‌రెడ్డి, గోలి భాగ్యమ్మ, బెల్లంకొండ చక్రయ్య, గంపల ఎల్లయ్య, రాచకొండ సైదులు పాల్గొన్నారు.

అర్హులకు వర్తింపజేయాలని వినతి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో అర్హులైన వారికి గృహలక్ష్మి పథకాన్ని వర్తింపచేయాలని కోరుతూ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్ గురువారం తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. జాజిరెడ్డిగూడెంలో అనర్హులకు గృహలక్ష్మి పథకం పట్టాలను పంపిణీ చేయడం శోచనీయమన్నారు.

నగదు రహిత లావాదేవీలపై అవగాహన



మాట్లాడుతున్న చైర్మన్ సురేందర్‌రెడ్డి

అర్వపల్లి : ప్రతి ఒక్కరూ నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి ప్రజలను కోరారు. గురువారం కొమ్మాలలో తిరుమలగిరి సహకార బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే మొబైల్ బ్యాంకింగ్ సేవలను ప్రారంభించి, అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తిరుమలగిరి బ్రాంచి మేనేజర్ అలీమోద్దీన్, సీఈఓ మేడెబోయిన రామస్వామి, సర్పంచ్ గంగధరి వెంకటమ్మ, ఎంపీటీసీ బిక్కునాయక్, ఫీల్డ్ అధికారి సజన్, వీరభద్రం, రంజిత్, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమంలో తెలంగాణ దేశానికే ఆదర్శం



నాగారంబంగ్లాలో లబ్ధిదారులకు గృహలక్ష్మి పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్



అర్వపల్లిలో..



మద్దిరాలలో..



నూతనకల్‌లో..

నాగారం : అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని నాగారంబంగ్లా రహదారి బంగ్లాలో గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన ఇళ్ల పట్టాలను పంపిణీ చేసి మాట్లాడారు. నిరుపేదల సొంతింటి కల నెరవేరాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ కిరణ్‌కుమార్, ఎంపీపీ కూరం మణివెంకన్న, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మినేని స్రవంతికిషోర్, వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, సర్పంచ్ కుంభం కర్ణాకర్, తహసీల్దార్ వి.బ్రహ్మయ్య, ఎంపీడీఓ జి.శోభారాణి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, వద్దే పరశురాములు, చిల్లర చంద్రమౌళి, గుంటకండ్ల ముకుందారెడ్డి, ఈరేటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గానికి మూడు వేల ఇళ్లు

అర్వపల్లి : ఇళ్లు లేని పేదలకు గృహలక్ష్మి పథకం ద్వారా నియోజకవర్గంలో 3 వేల ఇళ్లను మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ చెప్పారు. అర్వపల్లిలో గురువారం మండలంలోని 250 మంది లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకం మంజూరు పట్టాలను పంపిణీ చేసి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ గృహలక్ష్మి ద్వారా ఇళ్లను మంజూరు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, గుండగాని సోమేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఆర్డీఓ వీరబ్రహ్మచారి, ఎంపీడీఓ కతురోజు ఉమేష్, తహసీల్దార్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

వెంకమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

బొల్లంపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకురాలు, అర్వపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్య తల్లి వెంకమ్మ ఇటీవల మరణించింది. దీంతో గురువారం మృతురాలి కుటుంబాన్ని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ పరామర్శించారు. వెంకమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్, మండల అధ్యక్షుడు సోమేష్‌గౌడ్, చైర్మన్ సురేందర్‌రెడ్డి, దానం యాదగిరి, గోసుల విజయ్, పందిరి యుగంధర్ పాల్గొన్నారు.

గృహలక్ష్మితో నెరవేరనున్న సొంతింటి కల

మద్దిరాల : గృహ లక్ష్మి పథకంతో పేదల సొంతింటి కళ నెరవేరనుందని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని 274మంది లబ్ధిదారులకు గృహ లక్ష్మి పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో లబ్ధిదారుడికి రూ.3లక్షలను మూడు దఫాలుగా అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే మండలంలో 21 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, డీఆర్‌డీఓ పీడీ కిరణ్‌కుమార్, ఆర్డీఓ వీర బ్రహ్మచారి, ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న, జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్న గౌడ్, వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, తహసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ సరోజ, లావుడ్యా వెంకన్న, తీగల వెంకన్న, మల్లు కొలంగారెడ్డి, వద్యాణం మధుసూదన్, ఉపేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

మండల పరిధిలోని చందుపట్లకు చెందిన 20 మంది వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి సమక్షంలో తిరుమలగిరిలోని ఎమ్మెల్యే నివాసంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే కిషోర్ కుమార్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, శ్రీరాంరెడ్డి, పరశురాములు, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గృహలక్ష్మి నిరుపేదలకు వరం

నూతనకల్ : గృహలక్ష్మి పథకం ఇళ్లు లేని నిరుపేదలకు వరంలాంటిదని ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరైన అనుమతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఇళ్లు లేని పేదవారికి ఇళ్లు నిర్మించాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి లబ్ధిదారులకు ఇంటికి రూ. 3లక్షల చొప్పున ఆర్థిక సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. నూతనకల్ మండలంలో 326మంది లబ్ధిదారులను ఎంపిక చేసి వారు ఇళ్లు నిర్మించుకోవడం కోసం అనుమతులు ఇచ్చినట్లు తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇళ్లు నిర్మించుకునే అవకాశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, ఆర్డీఓ వీరబ్రహ్మచారి, పీడీ సుందరి కిరణ్‌కుమార్, ఎంపీడీఓ ఇందిర, నాయబ్ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, మున్నా మల్లయ్య, తాడూరి లింగయ్య, తిర్మల్‌రావు, పన్నాల సైదిరెడ్డి, రామసాయం జనార్దన్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వినాయకుడి విగ్రహాల వద్ద పూజలు, అన్నదానం



భానుపురి : పూజలు చేస్తున్న భక్తులు



మద్దిరాల : గుమ్మడవెల్లిలో..



తుంగతుర్తిలో నిమజ్జన వేడుకలు..

భానుపురి : భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కౌన్సిలర్ తాహెర్ పాషా, పట్టణ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని 40వ వార్డులో సన్ సిటీ కింగ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. దాత తాటికొండ హనుమంతు సహకారంతో భక్తులకు అన్నదానం చేసిన ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు నజీమ్, రామకృష్ణ, రాహుల్, గుంటి సాయి, రాము, శివ, శ్రీకాంత్, పవన్, సాయి, మహేష్, జాఫర్, మహేందర్ పాల్గొన్నారు.

చివ్వెంల మండల పరిధిలో అన్నదానాలు..

చివ్వెంల : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో వినాయక నవరాత్రోత్సవాలను ప్రజలు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ వేడుకల్లో కొండ వెంకన్న, తండు మల్లయ్య, తండు సైదులు, పనస వెంకన్న, పబ్బు జానయ్య, పబ్బు సాయిలు, పనస యల్లయ్య, వీరమళ్ల వెంకన్న, వీరమళ్ల మల్లయ్య, వీరమళ్ల శ్రీనివాస్, శ్రీధర్, నవీన్, సతీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : నాగారంబంగ్లాలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం ఎంపీపీ కూరం మణి, వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గుంటకండ్ల ముకుందారెడ్డి, కూరం వెంకన్న, భక్తులు పాల్గొన్నారు.

మద్దిరాల : దైవం పట్ల ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. గురువారం గుమ్మడవెల్లిలోని వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. అనంతరం గణేష ఉత్సవ కమిటీ సభ్యులు డీసీసీ అధ్యక్షుడిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు రేట్నేని శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు హమీద్, గ్రామశాఖ అధ్యక్షుడు రేట్నేని వినోద్, చెవిటి నర్సింహ, సూరి, మహేష్, ఎన్‌ఎస్‌యూఐ గ్రామశాఖ అధ్యక్షుడు సందీప్, మరిశెట్టి సందీప్, నరేష్, ఉమేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని కృష్ణకాలనీలో ఉన్న గణేష్ మండపం వద్ద అన్నదాత పసుల నాగరాజు యాదవ్-నాగలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో గురువారం 800 మందికి అన్నదానం చేశారు. ప్రతిఏటా అన్నదానం చేస్తున్నట్లు దాతలు తెలిపారు. కార్యక్రమంలో శివపుత్ర యూత్ సభ్యులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ బాలుర గురుకుల పాఠశాలలో గణేష్ నిమజ్జన వేడుకలను గురువారం నిర్వహించారు.

గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో..

మండల కేంద్రంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద గురువారం విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు.



తుంగతుర్తి : నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు



నాగారంబంగ్లాలో..



చివ్వెంల : పట్టిఖమ్మంపహాడ్‌లో..



జాజిరెడ్డిగూడెంలో అన్నదానం..

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



సూర్యాపేట రూరల్ : జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయికులు

సూర్యాపేట రూరల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ తూరుగంటి అంజన్న అన్నారు. గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, మాదిగ మహిళా సమాఖ్య అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట మండలం టేకుమట్ల వద్ద హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. అనంతరం పోలీసులు వచ్చి పలువురు నాయకులను అరెస్టు చేసి సూర్యాపేట రూరల్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి రవి, చింతలపాటి చిన శ్రీరాములు, ఎర్ర వీరస్వామి, బోడ శ్రీరాములు, మారేపల్లి సావిత్ర, వుట్లల మల్లేష్, నవీన్, బొజ్జ వెంకన్న, మేడి కృష్ణ, దైద వెంకన్న పాల్గొన్నారు.

తిరుమలగిరి : పార్లమెంటులో ఎస్సీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం 2వ రోజు తిరుమలగిరి తహసీల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా కమిటీ నాయకుడు కందుకూరి శ్రీను, నాయకులు శ్రీనివాస్, చంద్రయ్య, సోమయ్య, భిక్షం, మహేష్, సాయి, అనుదీప్, వెంకట్, నరేష్ పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని అర్వపల్లిలో గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్, ఎమ్మెస్పీ సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు కొనసాగించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు చెడుపాక గంగరాజు, పోలెపాక అంజయ్య, ఇటికాల చిరంజీవి, మాతంగి నవీన్, పంది సురేందర్, ఉమేష్, సాయి, చిప్పలపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్దిరాల : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని గురువారం ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాల్వాయి బాలయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని 365 జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ఇన్‌చార్జ్ బర్పటి నాగరాజు, కొండగడుపుల శ్రీనివాస్, గంగరాజు, అంజయ్య, పాల్వాయి పరశురాములు, రామచంద్రయ్య, మధుసూదన్, వీరబాబు, శ్రీకాంత్, సురేష్, లక్ష్మీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

తిరుమలగిరి : వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి వస్తుందని పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య అన్నారు. గురువారం గుండెపురి, సిద్ధిసముద్రం గ్రామాలకు చెందిన పలువురు బీజేపీలో చేరగా ఆయన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు వై.దీన్‌దయాళ్, వేల్పుల బంగార్రాజు, మల్లయ్య, రమేష్, దేవేందర్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో దరావత్ సోమన్న, అనిల్, శ్రీనివాస్, కృష్ణ, రాజేష్, రాజు, లింగయ్య, లింగరాజు, ఉప్పలయ్య, సోమన్న తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాలు

అర్వపల్లి : బహిరంగ ప్రదేశాల్లో ప్రజలు చెత్త వేయరాదని బొల్లంపల్లి సర్పంచ్ దానం సుజాతయాదగిరి కోరారు. గురువారం గ్రామంలో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు, గ్రామ పాఠశాలలో పిల్లలకు క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దానం సుజాతయాదగిరి, ఉపసర్పంచ్ కేసాని రామనర్సయ్య, పంచాయతీ కార్యదర్శి మాధవిక, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.